నవతెలంగాణ
నల్లగొండ
శనివారం | ఏప్రిల్ 06 , 2024 | www.navatelangana.com

చామలను కలిసిన జలంధర్ రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని శుక్రవారం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో లక్షన్నర ఓట్ల మెజార్టీ లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో పనిచేస్తామన్నారు.ఆయన కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షునికి పరామర్శ

నవతెలంగాణ- నకిరేకల్



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదంను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, టీపీసీసీ మేనిఫెస్టో సభ్యులు చామల శ్రీనివాస్, నాయకులు గాదగోని కొండయ్య ,పన్నాల రాఘవరెడ్డి, బ్రహ్మదేవర రమేష్, మంగినపల్లి రాజు, యాస కరుణాకర్ రెడ్డి, గాజుల సుకన్య తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- విద్యార్థులపై శ్రద్ధ అవసరం
- జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు తీవ్రమైన వేడిగాలుల వల్ల వడదెబ్బకు గురికాకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కలెక్టర్ దాసరి హరిచందన సూచించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వేడిమి సంబంధ వ్యాధుల జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఈ సంవత్సరం నల్గొండ జిల్లాలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఇప్పుడే 42.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు బయటికి వెళ్ళినప్పుడు శరీరానికి ఎండ వేడిమి తగలకుండా టోపీ ధరించాలని శరీరం నుండి చెమట ఎక్కువగా పోవడం, వాంతులు, విరోచనాలు వంటివి సంభవిస్తే తక్షణమే ముందు జాగ్రత్త చర్యగా డాక్టర్ దగ్గరికి వెళ్లాలని సూచించారు.వేసవి కాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలని, అలాగే ద్రవపదార్థాలు వాడాలని, పేర్కొన్నారు. ఉదయం సాయంత్రం, సమయాలలో మాత్రమే బయటికి వెళ్లాలని, కూలీలు పనిచేసే చోట కుండలద్వారా తాగు నీరు ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి ఉపాధి హామీ కూలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పనిచేసే వారి కోసం తాగునీరు నీడ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూగ జీవాల కోసం నీటి తొట్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ వడదెబ్బకు గురైన వారికి ప్రథమ చికిత్సగా ఇచ్చేందుకుగాను ప్రతి ఆశ వర్కర్ దగ్గర 50, ఏఎన్ఎం వద్ద 100, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో2000 ఓఆర్ఎస్ పాకెట్లను సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. అనంతరం ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ , నేషనల్ హెల్త్ మిషన్ తెలంగాణ సంచాలకులు ద్వారా రూపొందించిన కరపత్రాన్ని, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దామరచర్లలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-దామరచర్ల

అపోలో రీచ్ హాస్పిటల్, వాసవి క్లబ్ బాహుబలి వాసవి వనిత క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో దామరచర్ల లో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆర్ రవిచంద్రన్ దంపతులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 104 గవర్నర్ రాచర్ల కమలాకర్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.అనంతరం హై స్కూల్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు , దామరచర్ల యువ క్రీడాకారులకు ఆట సామగ్రి, గ్రామపంచాయతీ సిబ్బంది సేవలు గుర్తించి వారికి చీరలు, మగవారికి దోతి టవల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో రీజియన్ 7 చైర్మెన్ సాము శ్రీనివాస్ జోన్ చైర్మన్ నకరికంటి సత్యనారాయణ, వాసవి క్లబ్ బాహుబలి అధ్యక్షులు కోటగిరి లక్ష్మణ్, కార్యదర్శి ఏచూరి చిన్న కనకయ్య, కోశాధికారి దేవరశెట్టి భాస్కర్. వాసవి క్లబ్ వనిత అధ్యక్షులు చిట్టిప్రోలు నాగలక్ష్మి, కార్యదర్శి ఈగ జ్యోతి, కోశాధికారి మారం ప్రమీల పాల్గొన్నారు .

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే కరువు తీవ్రత

- ఇక్కడ వసూలు చేసి ఢిల్లీకి పంపడమే సీఎం పని
- తాగు, సాగునీటికి ప్రజలు అల్లాడుతుంటే పాలేరుకు నీరు
- నేడు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోనూ నిరసన దీక్షలు
- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లనే కరువు తీవ్రత పెరిగిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు ఎకరాకు రూ.20వేల నుంచి రూ.30వేల పెట్టుబడులు పెట్టి వరి సాగు చేశారన్నారు. సాగునీరు లేక అవి ఎండిపోయాయని, పెట్టిన పెట్టుబడులు సైతం రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని తెలిపారు. ఎండిన పొలాలను పరిశీలించేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కరీంనగర్, జనగాం, సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో పర్యటించగానే కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదని చెప్పిన ముఖ్యమంత్రి, మంత్రులు వెంటనే కాళేశ్వరం నీటిని ఎత్తిపోయించారని, ఎస్ఆర్ఎస్పీకి నీరు వదిలారన్నారు. అప్పుడు నీళ్లు లేవని చెప్పిన ముఖ్యమంత్రి, మంత్రులు ఈరోజు ఎక్కడి నుంచి నీళ్లు తెచ్చి వదిలారని ప్రశ్నించారు. కేవలం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను, గత ప్రభుత్వాన్ని బదనాం చేసే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు బీటలు వారిందని, పనికిరాకుండా పోయిందని ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇచ్చారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లేసరికి వణుకుపుట్టి వెంటనే కాళేశ్వరం నీటిని ఎత్తిపోయించడం, ఎస్ఆర్ఎస్పీకి నీటిని వదలడం దీనికి నిదర్శనమన్నారు. ఎడమకాల్వ కింద నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో సుమారు 2లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని, సాగునీటిని వదిలి కాపాడాలని ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టినా కూడా నీటిని వదల్లేదని, దీనివల్ల రైతులకు తీరని నష్టం చేకూరిందన్నారు. గత నెలలో 12రోజుల పాటు జిల్లాలో పంటలకు నీరివ్వకుండా మేజర్ల వద్ద పోలీసు బందోబస్తును పెట్టి పాలేరు రిజర్వాయర్‌కు నీటిని తీసుకెళ్లి నింపారని అన్నారు. జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల చేతకాని, తెలివితక్కువ తనం వల్లనే మన జిల్లాకు నీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లా పాలేరుకు నీటిని తీసుకెళ్లారని ఆరోపించారు. ఇప్పుడు కూడా మన జిల్లాకు నీరు ఇవ్వకుండా మళ్లీ రెండవసారి పాలేరు రిజర్వాయర్‌ను నింపేందుకు నీటిని తీసుకెళ్తున్నారని, ఎడమకాల్వపై ఉన్న విద్యుత్ లైన్లు నిలిపివేసి లిఫ్టులకు జంపర్లు కట్ చేసి మేజర్లు అన్ని సీజ్ చేశారని, ఇది జిల్లా ప్రజల నోరు కొట్టడమేనన్నారు. జిల్లాలో ప్రజలు తాగునీరు లేక ఇప్పటికే చాలా గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చుకునే పరిస్థితి దాపురించిందన్నారు. జిల్లా మంత్రులకు సోయి ఉంటే ఇప్పటికైనా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 41 లిఫ్టులకు వెంటనే నీటిని వదిలి చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యుత్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల గ్రామాల్లో, పట్టణాల్లో తీవ్ర మంచినీటి కొరత ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 24గంటల కరెంట్ ఇచ్చి ఒక కోటి ఇండ్లకు తాగునీరు అందించామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటి నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు ఇక్కడి నుంచి వసూలు చేసి, ఢిల్లీకి పంపాలనే తపనతోనే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. గత 110 రోజులుగా పరిపాలనను గాలికి వదిలేశారని, ప్రభుత్వ వైఫల్యాలను గత ప్రభుత్వంపైన నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ముఖ్యమంత్రి ఎంతసేపు ప్రతిపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. రైతుబంధు అందించాలని, రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, వరి ధాన్యానికి రూ.500 బోనస్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా శనివారం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, దీక్షలు చేపట్టనున్నట్టు, దీనికి రైతులు, బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, రవినాయక్, హాతీరాం, నర్సింహారెడ్డి, చౌగాని భిక్షం, ఎండి. షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సింది స్పెషల్ ఆఫీసర్లదే

- జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం



నవతెలంగాణ-చండూర్

వేసవి కాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సింది బాధ్యత స్పెషల్ ఆఫీసర్లదే అని చండూరు జడ్పిటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ అవ్వరు గీత అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల కాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీలో విధిగా హాజరై ఏ రోజు సమస్య ఆరోజె సమస్యలని పరిష్కరించాలన్నారు. తెరట్ పల్లి గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, రోజుకు చొప్పున ఒకరు కుక్క గురవుతున్నారని ఎంపీటీసీ గొరిగే కి సత్తయ్య సభ దృష్టికి తీసుకువచ్చారు. కొండాపురంలో వాటర్ మ్యానువల్స్ బిల్లులు ఇవ్వాలని ఎంపీటీసీ చేపూరు యాదయ్య సభ దృష్టికి వచ్చారు. బోడంగిపర్తి, చామలపల్లి, నేర్మాట గ్రామాలలో నీటి ఎదటి సమస్యలు ఉన్నాయని సభా దృష్టికి ఎంపిటిసి తీసుకొచ్చారు. జడ్పిటిసి మాట్లాడుతూ ఎవరైనా రైతులు నీటి ఎదుటి ఉన్న గ్రామాలలో రెండు నెలలుగా బోర్ నీళ్లు అందిస్తే గ్రామ పంచాయతీ ద్వారా రూ.8000 చొప్పున చెల్లిస్తారు అన్నారు. పలు గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని , ఒక క్వార్టర్ పై అదనంగా 20 రూపాయల బదులు 50 రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఎంపీటీసీ చేపూరి యాదయ్య సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లయితే తమకు ఫిర్యాదు చేస్తే వారిపై కేసు నమోదు చేస్తామని ఆప్కారి ఎస్సై కొముల నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, సూపరింటెంటు మురళి మనోహర్, ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలం లోని వట్టిమర్తి గ్రామంలో శుక్రవారం కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సహాయ కార్యదర్శి రాజశేఖర్ ,స్టేట్ సభ్యులు శ్రీను, స్వామి ,కెనరా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు మల్లయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

జనజాతరకు పదివేల మంది



- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల, మున్సిపల్ చైర్మెన్ బుర్రి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు 10వేల మందిని తరలించనున్నట్టు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపు మేరకు నల్లగొండ నియోజక వర్గం నుంచి పదివేల మందితో జన జాతరకు వెళ్తామని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులంతా జన జాతర బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్ది సుమన్, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాడుగులపల్లి జెడ్పిటిసి సైదులు, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేడు తుక్కుగూడలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పది లక్షల మందితో జరిగేఈ సభకు జాతీయ అగ్ర నాయకులు, రాష్ట్ర నాయకులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారన్నారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలు నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

డాక్టర్ బాబు జగ్జీవరావు ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

డాక్టర్ బాబు జగ్జీవరావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి వై జంక్షన్ వద్ద జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలు వేసే నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు అణగారిన వర్గాల్లో దళిత మేధావిగా ఉండి కేంద్ర మంత్రిగా ఉప ప్రధానిగా బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంస్కరణలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిలి శ్రీనివాస్ , ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్స్ శేఖర్ రెడ్డి, ,గంధం రామకృష్ణ, జావిద్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, ముఖ్లగిరి కాంతాయ, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్ అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు బాలునాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ ,ఉబ్బపల్లి కాశయ్య, వెంకటేశ్వర్లు బొంగరాల కిరణ్, కుక్కల సురేష్, బొప్పని నగేష్, దైద రవి, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

పలువురు బీఆర్ఎస్‌కు రాజీనామా

నవతెలంగాణ-త్రిపురారం

మండలంలో పలువురు బీఆర్ఎస్ నేతలు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.శుక్రవారం నాగార్జునసాగర్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బహును తులసరేందర్, నిడమనూరు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి, మండల మహిళాఅధ్యక్షురాలు మాదా ధనలక్ష్మి,మాజీ ఎంపీపీ రామచంద్రయ్య పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాలు చేస్తున్నట్టు ప్రకటించారు. త్వరలో వారి కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.వీరంతా పార్లమెంట్ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని స్థానికులు మాట్లాడుకుంటున్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ ఎంపీ అభ్యర్థిగా రఘువీర్‌రెడ్డిని ప్రకటించడం ఆయన అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

7న అవగాహనా సదస్సు

నవతెలంగాణ-పెద్దవూర

సమాచార హక్కు వికాస సమితి నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 పై ఈ నెల 7 వ తేదీన అవగాహన సదస్సు ప్రస్తుత పరిస్థితులు భవిష్యత్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు సమాచార హక్కు చట్టం వ్యవస్థాపక అధ్యక్షులు యారమాద కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా ఆర్య సమాజం మందిరంలో మధ్యాహ్నం ఒకటి గంట నుండి మూడు గంటల వరకు అవగాహనా సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వెంకటేష్,నల్లగొండ జిల్లా ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు బైరు సైదులుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్,జిల్లా కమిటీ ముఖ్యులు హాజరవుతున్నారని తెలిపారు.



రంజాన్ పర్వదినం
మత సామరస్యానికి ప్రతీక

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ముస్లిం సోదరులు జరుపుకునే రంజాన్ పర్వదినం మత సామరస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మండల కార్యనిర్వాహక అధ్యక్షులు నేరమటి సతీష్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని అంగడి పేట స్టేజీ వద్ద గల ఎ1 బాబా కూరగాయల దుకాణ యజమాని షేక్ షంషీర్ అలీ రంజాన్ మాసం పురస్కరించుకొని మసీద్ లో దాదాపు 70మంది ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథులుగా హజరై మాట్లడారు.ఈ కార్యక్రమంలో అక్బర్,షేక్ వలీ,గాలిబ్,ఇబ్రహీం,రహీమ్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాన-చిట్యాలటౌన్

గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అమెరికా తెలుగు అసోసియేషన్ అధ్యక్షురాలు మధులతరెడ్డి, డిసిసిబి వైస్ చైర్మెన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి లో శుక్రవారం ఏసీరెడ్డి శ్రీరాంరెడ్డి, ఏసీరెడ్డి కృపాకర్ రెడ్డిల జ్ఞాపకార్థం చెన్నై కి చెందిన శంకర నేత్రాలయ కంటి వైద్యశాల - అమెరికా తెలుగు అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి శుక్ల శస్త్ర చికిత్స వైద్య శిబిరం ను ప్రారంభించారు. శ్రీరామ్ రెడ్డి, కృపాకర్ రెడ్డిల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి శుక్లాల సమస్య ఉన్నట్లయితే శస్త్ర చికిత్సను ఉచితంగా చేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ అరున్‌కుమార్ మాట్లాడుతూ తాము నిర్వహించే వైద్య శిబిరంలో స్థానికుల వద్ద ఒక్క పైసా కూడా తీసుకోకుండా వేల కంటి శస్త్రచికిత్సలను చేశామని 100శాంతం విజయ వంతమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికా తెలుగు అసోసియేషన్ సభ్యులు కరుణాకర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, అనిల్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, కిరణ్ రెడ్డి, శ్రీధర్, వైద్యులు శంకర్, అభిదత్, అభిశిక్త తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, ఖమ్మం.
ఐ.ఎ. నెం. 248/2018 ఇన్
ఒ.యస్. నెం. 320/2013

బిట్వీన్ :
బైరు అలియాస్ రాయల లిల్లి ... పిటీషనర్ / వాది
మరియు
రాయల గోపయ్య మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
1) చల్లా కస్తూరి, భర్త : నరసింహారావు, వయస్సు : 64 సం.లు, వృత్తి : గృహిణి, నివాసం : పాకబండ బజారు, ఖమ్మం నగరం & జిల్లా.
2) చింతల సుశీల, భర్త : లక్ష్మయ్య, వయస్సు : 60 సం.లు, వృత్తి : గృహిణి, నివాసం : అనిగెళ్లపాడు గ్రామం, పెనుగంచిప్రోలు మండలం, కృష్ణా జిల్లా.
3) ఒర్సు జ్యోతి, భర్త : లింగయ్య, వయస్సు : 45 సం.లు, వృత్తి : గృహిణి, నివాసం : బి.ఎస్.నగర్, సూర్యాపేట టౌన్ & జిల్లా.
... రెస్పాండెంట్స్ /ప్రతివాదులు నెం. 3,4 &6

నోటీసు

పైన తెలిపిన ఒ.ఎస్. నెం. 320/2013లో మీరు ప్రతివాది నెం. 3,4 & 6 అయి ఉన్నారు. ఒ.ఎస్.లో మీకు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులను పంపినప్పటికీ మీకు నోటీసులు ముట్టనందున ఈ ప్రకటన ద్వారా చల్లా కస్తూరి, చింత సుశీల, ఒర్సు జ్యోతి గార్లకు తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన ఒ.ఎస్. నెం. 320/2013 కేసు గౌరవ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు,ఖమ్మం నందు **దీ. 10.04.2024 న వాయిదా ఉన్నది. కావున ఆరోజు ఉ.గం. 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు, అభ్యంతరాలు తెలియ జేయగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఖమ్మం.
దీ. 5.4.2024

కొల్లి సత్యనారాయణ
వాదితరపు న్యాయవాది
ఖమ్మం.
సెల్ : 9399322422

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అయిన శ్రీ కొత్తపల్లి విద్యాసాగర్ సై మస్ తండ్రి: సైమన్, వయస్సు: 51 సంవత్సరములు, చిరునామా: H.NO:1-77/2/2, వీధి నెం.4, శ్రీనివాస నగర్, బోడుప్పల్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, గారు శ్రీమతి కదమంచి చిన్న ముత్తమ్మ భర్త: కీ॥శే॥ లక్ష్మయ్య, చిరునామా: చాడ గ్రామము, మూటకొండూర్ మండలము, యాదాద్రి భువనగిరి జిల్లా వీరి స్వంత యాజమాన్య హక్కు భుక్తములో యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలము చాడ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న వ్యవసాయ భూమి స.నెం. 509/20 లో Ac.01-05 gts., మరియు శ్రీమతి కద మంచి పెద్ద ముత్తమ్మ భర్త: లక్ష్మయ్య, చిరునామా: చాడ గ్రామము, మూటకొండూర్ మండలము, యాదాద్రి భువనగిరి జిల్లా వీరి స్వంత యాజమాన్య హక్కు భుక్తములో యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలము చాడ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న వ్యవసాయ భూమి స.నెం.509/3/2/1 లో Ac.01-14 gts., మరియు స.నెం.509/4 లో Ac.00-08 gts., మొత్తము Ac.01-22 gts., గల వాటిని కొనుగోలు చేయుటకు నా క్లయింట్ పైన తెలిపిన భూ యజమానులతో అగ్రిమెంట్ ఆఫ్ సేల్ చేసుకొన్నాడు. కొంత డబ్బు బయానాగా అమ్మకము దారులకు ఇచ్చినాడు. కావున సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఇట్టి విషయమై ఎవరైనా వ్యక్తి గాని లేక వ్యక్తులు గాని ఎలాంటి అభ్యంతరములు గాని లేక క్లెయిమ్ లు గాని పైన పేర్కొన్న భూములకు సంబందించి ఉన్న యడల ఈ రోజు నుండి 10 రోజుల లోపల డాక్యుమెంటరీ రుజువులతో ఈ క్రింద పేర్కొన్న అడ్రెస్ దారుడైన అడ్వకేటును సంప్రదించగలరు. పైన పేర్కొన్న గడువు లోపల పై విషయమై ఎలాంటి అభ్యంతరాలు కానీ లేక ఎలాంటి క్లెయిమ్ లు గాని రానిచో నా క్లయింటు చట్ట పరముగా తదుపరి కొనుగోలు చర్యలు చేపట్టును.

ఇట్లు
మామిడి వెంకట్ రెడ్డి,
B.Com., LL.B.,
అడ్వకేట్, రామన్నపేట,
సెల్: 9490098381.

పరామర్శ

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



సూర్యాపేట మండల పరిధిలోని లక్ష్మీతండా గ్రామానికి చెందిన, మాజీ సర్పంచ్ సూర్యనాయక్ సతీమణి రుక్మమ్మ గురువారం తన స్వగ్రామం నుండి సూర్యాపేటకు ఆటోలో వెళ్తున్న రుక్మమ్మ సూర్యాపేట అంజనాపురి కాలనీ సమీపంలో గల హైవే వద్ద తను వెళు‌్తన్న ఆటో ఆగి ఉన్న లారీని ఢీ కొట్టింది.ఆ ఘటనలో రుక్మమ్మ అక్కడికక్కడే మృతి చెందారు.వారి భౌతికకాయానికి శుక్రవారం సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సూర్యనాయక్ కుటుంబానికి బీఆర్‌ఎస్ అండగా ఉంటుందనే మనో ధైర్యంఇచ్చారు.ఈ కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి,జెడ్పీటీసీ జీడిభిక్షం, గోపగాని వెంకటనారాయణగౌడ్, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,వైస్‌ఎంపీపీ శ్రీనివాసనాయుడు ,రాజా నాయక్ తండా సర్పంచ్ అశోక్‌నాయక్ పాల్గొన్నారు.

'రాముని తలంబ్రాల కోసం బుక్ చేసుకోవాలి'

నవతెలంగాణ-మునగాల

శ్రీరామనవమి సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో అందజేయనున్న ముత్యాల తలంబ్రాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ డి.హర్ష కోరారు. శుక్రవారం మునగాలలో ఆయన మాట్లాడుతూ... భద్రాచలం రాములవారి కల్యాణతలంబ్రాలను ఇంటింటికి చేర్చాలనే ఉద్దేశంతో ఆర్టీసీ లాజిస్టిక్స్ వారు ముత్యాలతో కూడిన తలంబ్రాలను అందజేస్తుందన్నారు.ఈ తలంబ్రాలు కేవలం రూ.151భక్తులకు అందజేస్తున్నట్టు తెలిపారు.శ్రీ రాములవారి కల్యాణానికి వెళ్లలేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.తలంబ్రాలు బుక్ చేసిన వారి ఇంటివద్దకే నేరుగా చేర్చడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు.తలంబ్రాలు బుక్ చేయదలుచుకున్న వారు ఆర్టీసీ కార్గో కోదాడ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజశేఖర్‌ను (సెల్ : 915429869) గానీ మునగాలలో కార్గో ఏజెంట్ (9502506646), లేదా మీ దగ్గరలోని కార్గో ఏజెంట్లను,ఆర్టీసీ సిబ్బంది సంప్రదించాలని కోరారు.

వడగాడ్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ఉష్ణోగ్రతలు నానాటికి పెరుగుతుండడం, ఎండకు తోడు వడగాలులు సైతం వీస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెంకట్రావు కోరారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన చాంబర్‌లో అదనపు కలెక్టర్ బీఎస్.లత, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి వడదెబ్బపై పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలు ఎండ నుంచి రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ఉష్ణోగ్రత పెరుగుతున్న దృష్ట్యా అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. వడదెబ్బ బారిన పడితే 108కు సమాచారం ఇస్తే సిబ్బంది తక్షణ అక్కడకు చేరుకుంటారని చికిత్స అందిస్తారని, దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్తారని తెలిపారు. ప్రతి మండలంలో మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్ ఏ.ఎన్.ఎంలతో కూడిన టీం ఏర్పాటు చేశామని వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. బయటకు వెళ్ళినప్పుడు గొడుగు, చలవ కళ్లద్దాలు ధరిస్తే మంచిదన్నారు. ఎండవేడిమికి శరీరంలో నీరు ఆవిరి కానందున దాహం వేసినా..వేయకున్నా తరచుగా మంచినీళ్లు తీసుకోవడం మంచిదన్నారు. పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని, మద్యం, కాఫీ, టీలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీటీడీఓ శంకర్, డీఎం శర్మ,ఏఓ సుదర్శన్‌రెడ్డి, ఎస్సీ వేల్ఫేర్ అధికారిణి లత, డీపీఆర్ఓ రమేష్‌కుమార్, డీఎస్ఓ మోహన్‌బాబు, డీఎఫ్ఓ రూపేందర్ సింగ్,దున్నా శ్యామ్,వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం, జిల్లా టాస్క్‌ఫోర్స్ బృంద సభ్యులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మూడేండ్లుగా విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్,మెస్ కాస్మోటిక్‌చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.తద్వారా విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాలు, సంక్షేమ వసతిగృహాల వార్డెన్లు ఇబ్బందులు గురవుతున్నారని పేర్కొన్నారు.గత ప్రభుత్వం అనుసరించిన విధానాలే ఈ ప్రభుత్వం కూడా అనుసరించడం సరికాదన్నారు.గత ఎన్నికల్లో ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగ యువకులే ప్రభుత్వాన్ని కూల్చారని గుర్తు చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో విద్యార్థుల సత్తా చూపిస్తారని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ప్రభుత్వంపై సిపిఐఎం పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

జగ్జీవన్‌రామ్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగజీవన్‌రామ్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం




స్థానిక సీపీఐఎం జిల్లా కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ 117 జయంతి ఉత్సవాలను ఘనంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక అణిచివేత, ఆర్థిక దోపిడీ, కుల వివక్ష, రాజకీయ విధానాల మార్పుకై తన జీవితం చివరి వరకు పోరాటం చేసిన మహాయోధుడని కొనియాడారు. దళితులు, నిమ్నవర్గాల కోసం నిరంతరం పోరాటం చేశారన్నారు.రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే, వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదన్నారు. అవమానాలు, ఆటంకాలను విజయాలుగా మలుచుకున్న నాయకుడు జగ్జీవన్‌రామ్ అని పేర్కొన్నారు. భావితరాలు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, ఎల్గూరిగోవింద్, చినపంగి నర్సయ్య, దండా వెంకట్‌రెడ్డి, కొప్పుల రజిత, ధనియాకుల శ్రీకాంత్ మేకనబోయిన శేఖర్,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, ఎల్ఐసీ నాయకులు చెరుకు సత్యం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి.వినోద్, బి.సుధాకర్, మామిడి సుందరయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికల కోసం ఎదురుచూపులు

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్‌లో చేరికలు షురూ కావడంతో ప్రాంతాలలో 15లుగా కాంగ్రెస్‌కు సేవ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకుల చేరికలపై అయిష్టత వ్యక్తం చేస్తున్నారు. 'మింగమంటే కప్పకు కోపం.. వదులమంటే పాముకు కోపం' లాగా మారింది. అయినా కాంగ్రెస్ రానున్న ఎంపీ ఎన్నికలలో అయా నియోజకవర్గంలో పార్టీ గెలుపు సాధించడం కోసం ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్, బీజేపీలను బలహీనపరిచే అందుకు ఆ పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి గత ఉద్యమ కాలం నాటి మిత్ర నాయకులతో పాటు మరి కొంతమందిని చేర్చుకునే ఆలోచనలో ఉన్నారు.వీరితో పాటు ఇతర పార్టీ నాయకులను కార్యకర్తలను కూడా చేర్చుకొని పార్లమెంట్ సభ్యులను కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో కల్పించాలనేదే ముఖ్యఉద్దేశం. కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరిచి ఉంది.తుంగతుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ గేట్లు తెరిచేది ఎప్పుడు. తుంగతుర్తి నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఎవరు సాధించని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే మందుల సామేలు రానున్న ఎంపీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం వివిధ పార్టీలకు చెందిన నాయకులను, కార్యకర్తలను కాంగ్రెస్‌లో చేర్చుకొని పార్టీని బలోపేతం చేయడానికి గేట్లు ఎప్పుడు తెరుస్తారోనని బీఆర్ఎస్ నాయకులు ఎదురుచూస్తున్నారని విశ్వసనీయ సమాచారం. రానున్న ఎంపీ ఎన్నికలలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్ పోటీ ఉంటదనే దేశంతో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరేందుకు ఎదురు చూస్తు న్నారని నాయకుల అబి . ప్రాయం.



బీఆర్ఎస్ మండల స్థాయి ప్రజాప్రతి నిధులు. నాయకులే చేరికలో ముందు వరుసలో ఉన్నట్టు తెలిసింది. అధికారం కోల్పోయిన 100 రోజుల్లోనే అనేక అవమానాలకు గురవుతున్నామన్న ఉద్దేశంతో, అధికార పార్టీ అండ లేక అనేక ఇబ్బందులు అవుతున్నాయని ఆలోచనతో రాజనీతిని పక్కకు పెట్టి అధికారం కోసం కారు దిగి కాంగ్రెస్ లోకి చేరిక కోసం ఎదురుచూస్తున్నారు.కానీ నమ్ముకున్న కార్యకర్తల గురించి బీఆర్ఎస్ నాయకులకు పట్టడం లేదని ప్రజల అభిప్రాయం.



మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మాజీ సర్పంచ్,డీసీసీ ఉపాధ్యక్షులు పారా సీతయ్యజన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలోని వారి నివాసంలో కుటుంబసభ్యులు, సీతయ్య అబిమానులు,యూత్ సభ్యులు, గిరిజన,కాపుసంఘం నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు అన్ని వర్గాల ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ కందులకోటేశ్వర్‌రావు, తోట శ్రీను, పాలూరి సత్యనారాయణ, గంధం యాదగిరి,గుండెల సూర్యనారాయణ, బాల్ రెడ్డి, దండా వీరభద్రం,యలగందులనర్సయ్య, సైదానాయక్, కాంపాటి శ్రీను, బాగ్దాద్,సన్నీరు మురళి,యాకుబ్, వెంకట్రావు, గురుమూర్తి పాల్గొన్నారు.

నేడు బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుక్కుగూడలో కాంగ్రెస్ నిర్వహించే బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ కోరారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 20వేల మందికి పైగా హాజరుకానున్నట్లు తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీయే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా ఒక సైనికుడిలా పని చేయాలని సూచించారు.

వేసవిలో పశువులను సంరక్షించుకోవాలి

నవతెలంగాణ-నాగారం

వేసవిలో పశువులను సంరక్షించుకోవాలని మండల పశువైద్యాధికారి బత్తుల రవికుమార్ అన్నారు.శుక్రవారం నాగారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.వేసవికాలంలో పశువులను మేపటానికి ఉదయం, సాయంత్రం వేళలో విప్పాలన్నారు.ఎండ తీవ్రతకు వడదెబ్బ తగిలి మరణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు మధ్యాహ్నం వేళలో పశువులను పశువుల కొట్టంలో కింద కొట్టం లేని వారు చెట్ల నీడల కింద కట్టివేయాలని సూచించారు. రైతులందరూ పైన పేర్కొన్న నియమాలను పాటించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మండల పరిషత్ కా ర్యాలయాల్లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలేసినివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారు వి.ఆంజనేయులు,ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాల్, ఆర్ఐ రాధారెడ్డి, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేటలో..

నవతెలంగాణ-చివ్వెంల

ఏఐసీసీ సభ్యులు, యువనాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా చివ్వెంల, వట్టిఖమ్మంపహాడ్ గ్రామాలతో పాటు పలు గ్రామాలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలు కార్యక్రమాలలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధరావత్ వీరన్ననాయక్, మాజీ జెడ్పీటీసీ చింతమల్ల రమేష్ మాట్లాడుతూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయాల్లో మంచి స్థానాన్ని అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్క నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు సమీర్, మైనార్టీ సెల్ మండలఅధ్యక్షులు జాఫర్‌ఖాన్, కొణతం అప్పిరెడ్డి, నంద్యాలసోమిరెడ్డి, లింగారెడ్డి,వేములచిన్న, వీరబోయినసైదులు, జంపాల అంజయ్య, చాంద్,మహేష్, సుధాకర్, వీరన్న, లలిత్, బీప్ సింగ్, సోమాని, మోహన్,మధు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట: ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్ లు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి సర్వోత్తమ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరు శైలేందర్, ఎలిమినేటి అభినయ్, చింతమల్ల రమేష్, వీరన్న నాయక్, గడ్డం వెంకన్న, చెంచల శ్రీనివాస్, రహీం, రావుల రాంబాబు, కుందమళ్ల శేఖర్, గండూరి రమేష్,శబరి, ఆలేటి మాణిక్యం, గాజుల రాంబాయమ్మ నరేందర్ నాయుడు, సాయినేత తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-తుంగతుర్తి



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని తుంగతుర్తి సీసీ గడ్డంగిరి అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని కేశవాపురం, సింగారంతండా గ్రామ పంచాయతీలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర లభించే విధంగా రైతులు తప్పనిసరిగా 17శాతం తేమను పరిశీలించుకోవాలన్నారు.సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు జారీ చేసిన టోకెన్ల ఆధారంగా రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2203, గ్రేడ్ బీ రకానికి క్వింటాకు రూ.2183 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన గన్నీబ్యాగులు,తూకం యంత్రాలు, టార్పాలిన్లు,తేమను పరిశీలించే యంత్రాలను సమ కూర్చడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ నర్సింగ్ నాయక్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

- విద్యతోనే జీవితానికి వెలుగని చాటి చెప్పిన మహనేత
- కార్మిక లోక పక్షపాతి బాబు జగ్జీవన్ రామ్
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట

సామాజిక న్యాయమే ఊపిరిగా అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో మహోన్నతమైన సేవలందించిన సంస్కరణల యోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు.బాబూ జగ్జీవన్‌రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక కొత్త బస్టాండు వద్ద అయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.సామాజికన్యాయం, విశిష్ట పార్లమెంటేరియన్, దేశ తొలి కార్మిక శాఖామంత్రి అలాగే ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో మహోన్నతమైన సేవలు అందించారని కొనియాడారు. కేంద్ర కార్మిక మంత్రిగా అమలు చేసిన కార్మిక చట్టాలు ఇప్పటికి అమలులో ఉన్నాయని తెలిపారు. కార్మిక సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. అలాగే ఏప్రియల్ నెలలో ముగ్గురు మహనీయులు జన్మదిన వేడుకలు జరుపుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్.లత, ఆదనవు ఎస్పీ ఎం.నాగేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ అధికారిణి లత, జిల్లా అధికారులు, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కులసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా దేశాభివృద్ధిలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు అమూల్యమైనవని 23 వ వార్డ్ కౌన్సిలర్ వల్దాస్ సౌమ్య జానీ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం కొత్త బస్టాండ్ వద్ద విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్యార విజయ్,ఎల్గూరి గోవిందు, మామిడి సుందరయ్య, పిడమర్తి సునీత తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : స్వాతంత్ర్య సమరయోధుడు,సంఘసంస్కర్త,రాజకీయవేత్త అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శమూర్తి బాబు జగ్జీవన్ రామ్ అని నాయకులు అన్నారు.శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నాయకులు పెద్దబోయిన అజయ్‌కుమార్,సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు, కాంగ్రెస్‌జిల్లా నాయకులు ఓరుగంటిసత్యనారాయణ,కాంగ్రెస్‌పట్టణఅధ్యక్షులుఉప్పులరాంబాబు,మాచర్లఅనిల్,ముత్యాలవెంకన్న,పరుశరాం, హసేన్,సంజీవ, నాగేశ్వరరావు,యాకూబ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని అరిబండి లక్ష్మీనారాయణ భవన్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరుమల్లయ్య, టీడీపీ మండలఅధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య, గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మెన్ కర్రీ సూర్య నారాయణరెడ్డి,జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బట్టు మధు,బీఎస్పీ జిల్లా కన్వీనర్ రాపోలు నవీన్‌కుమార్, జనసేన



నేరేడుచర్లలో...

నియోజకవర్గ ఇన్‌చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు, బీఎస్పీ నాయకులు తక్కెళ్ళ నాగార్జున, కర్రి సతీష్‌రెడ్డి, సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, కేవీపీఎస్ నాయకులు మచ్చ సోమయ్య, గుర్రం ఏసు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: మండలకేంద్రంలోని జేజేనగర్ కాలనీలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి టీడీపీ జిల్లా నాయకులు కొల్లు నర్సయ్య పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు సహకారసంఘం అధ్యక్షులు అలసకాని జనార్దన్, టీడీపీ మండలఅధ్యక్షులు సాతులూరి గురవయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎడవెల్లి పుల్లారావు, కొల్లు సత్యనారాయణ ,గంగిరెడ్డి



సూర్యాపేటలో

సైదిరెడ్డి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు, సిద్దెల శ్రీను, బోలే రాజేష్, మల్లెపంగు శోభన్, నూకపంగు మణికంఠ పాల్గొన్నారు.

తిరుమలగిరి : మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు.మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్స్, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్, మున్సిపల్ సిబ్బంది సహా ఈ వేడుకల్లో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రామదుర్గారెడ్డి పాల్గొన్నారు.

కోదాడరూరల్:పట్టణంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు ఆధ్వర్యంలో పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతిని కౌన్సిలర్ గంధం యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎంఆర్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ ఆధ్వర్యంలో పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గంధం పాండు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి,ఏసోబు కొండలు, సత్తిరెడ్డి రాంబాబు వీరబాబు వెంకన్న ఉపేందర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి


నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

శాంతియుత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు ఉన్న హక్కును వినియోగించుకోవాలని ఆత్మకూర్ ఎస్సై సైదులు అన్నారు.శుక్రవారం సమస్యాత్మక గ్రామాలైన పాతర్లపహాడ్, ఇస్తాలపురం గ్రామాలలో పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు.అనంతరం ఎన్నికల నియమావళిపై గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, సివిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూ వరులను ఆశీర్వదించిన తాడోజు శ్రీకాంత్‌రాజ్

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని బక్కహేమ్లతండాకు చెందిన కేతావత్ వెంకన్న-తారమ్మ కూతురి వివాహ వేడుకలో ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ శ్రీకాంత్‌రాజ్ పాల్గొని నూతన వధూవరులను శుక్రవారం ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ



సంఘం అధ్యక్షులు గడ్డెం నర్సింహ, ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు జయపాల్‌నాయక్, రాష్ట్ర సభ్యులు తేజ, యాకయ్య, యాదాద్రి జిల్లా అధ్యక్షులు, నర్సింహ ఫౌండేషన్ నాయకులు కొమ్ము లింగస్వామి, శ్రీకాంత్ నాయక్, వీరనాయక్, నర్సింగ్‌నాయక్, ప్రతాప్, అశోక్, మహేందర్, సాయి, హరికృష్ణ, గణేష్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-భువనగిరి

సిపిఎం ఆధ్వర్యంలో మోటకొండూరు మండల కేంద్రంలో ఇఫ్తార్ విందును శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ... సెక్యులర్ దేశంగా ఉన్న భారతదేశాన్ని కులాల పేరుతో విభజించడం మతాల మధ్యన చిచ్చులు పెట్టడం సరైనది కాదని దేశంలో నెలకొన్న సెక్యులరిజాన్ని కాపాడం కోసం అందరూ ఐకమత్యంగా ఉండాలని వారు అన్నారు. ఇఫ్తార్ విందులో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, మండల కార్యదర్శి బోలగాని జయరాములు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, కొల్లూరి ఆంజనేయులు, దశరథ, రమేష్, పోశయ్య, సాయిలు, రోమన్, మాజీ సర్పంచ్ రేగు సిద్ధయ్య, సీనియర్ నాయకులు బాల్ద యాదగిరి, ఉపేందర్ పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ అసోసియేషన్ అడహాక్ కమిటీ

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రస్తుతం ఉన్న కమిటీ గంప నాగేంద్ర పసుపునూరి నాగభూషణం మార్త వెంకటేశ్వర్లు స్వచ్ఛందంగా తమ రాజీనామా చేశారు. శుక్రవారం స్థానిక వివేరాలో జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. నూతన కార్యవర్గం ఎన్నుకోవాలని నిర్ణయించుకున్నారు. ఎలక్షన్ కన్వీనర్ గా గోరంటి సుదర్శన్ రెడ్డిని నియమించారు. అడహాక్ కమిటీ సభ్యులుగా పసుపునూరి నాగభూషణం, మార్తా వెంకటేశం, జె రామ్మోహన్, గడ్డం సోంచంద్, జి బాలిరెడ్డి, మంచి కంటి వెంకటేశం, జి అశోక్, సోమ నరసయ్య ను ఎన్నుకున్నారు. ఈనెల 15వ తేదీన నూతన కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయించుకున్నారు.

కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

- నిత్యం పోరాటాలు చేసే సీపీఐ(ఎం) అభ్యర్థిగా నన్ను గెలిపించండి
- సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పార్లమెంటుకు పోటీ చేసిన కాంగ్రెస్ ,బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు అడిగే నైతిక హక్కు విలువలు లేవని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఎస్ ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ స్థాయి సమావేశం ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిరిపంగి స్వామి, దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, పగిళ్ల లింగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ హాజరై మాట్లాడారు. అనంతరం ఎండీ జహంగీర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్తరుపున పోటీచేస్తున్న అభ్యర్థులు ఏనాడు కూడా ప్రజల పక్షాన పోరాటాలు చేయలేదన్నారు. ప్రధానంగా వారి ఆస్తులను కాపాడుకోవడానికి వారి దగ్గర ఉన్న డబ్బులను వెదజల్లి గెలవడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సీపీఐ(ఎం) అనేక ఉద్యమాలు యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధితో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశామని, సాగు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి పొల్యూషన్ మూసీ జల కాలుష్యం నివారించాలన్నారు. పాదయాత్రలు ధర్నాలు పికెటింగులు అనేక ఉద్యమాలు కొనసాగించి ప్రజల పక్షాన నిలబడి నేటికీ ఉద్యమాలకు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గం పై సమగ్ర అవగాహనతో ఉన్నామన్నారు. అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే పార్లమెంటులో ప్రశ్నించాలంటే ప్రజల పక్షాన నిలబడాలంటే తనను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్, పగిళ్ల ఆశయ, కొండమడుగు నర్సింహ, నారి అయిలయ్య జగదీష్,బట్టుపల్లి అనురాధ, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశలత , డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ నాయక్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రమేష్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు మద్దె రాజయ్య గడ్డం వెంకటేష్, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, టపురు సంఘం రాష్ట్ర నాయకురాలు అరుణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజ్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు పాల్గొన్నారు.

పెంచిన పెన్షన్ వెంటనే ఇవ్వాలి

- వికలాంగులకు ఉచిత బస్పాస్ సౌకర్యం కల్పించాలి
- ఎన్పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-సంస్థాన్నారాయణపురం



వికలాంగులకు పెంచిన పెన్షన్ డబ్బులను వెంటనే అందజేయాలని ఎన్పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు .వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు రూ.6వేల పెన్షన్ పెంచి 100 రోజులు లోపు అందజేస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రతి వికలాంగునికి అంతోదయ రేషన్ కార్డు అందజేసి 35 కిలోల బియ్యం ఇవ్వాలన్నారు. వికలాంగులకు అందరికీ ఉచిత బస్సు పాసు సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం గ్రామ నూతన కమిటీ ఎన్ను కున్నారు. గౌరవాధ్యక్షులు గా పిట్ట శ్యాంసుందర్, అధ్యక్షులుగా జోకు వెంకటేశం, ఉపాధ్యక్షులుగా కుక్కల వెంకటయ్య, కార్యదర్శిగా ఆడెపు గాంధీబాబు,సహాయక కార్యదర్శిగా జోకు శంకరయ్య, కోశాధికారిగా జోకు జ్యోతిబాస్,లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఆర్ డి జిల్లా ఉపాధ్యక్షులు పిట్ట శ్యామసుందర్,జిల్లా కమిటీ సభ్యులు జోకు స్వామి, నాయకులు జోకు వెంకటేశం, ఆడెపు గాంధీ బాబు,జోకు జ్యోతిబాస్, కుక్కల వెంకటయ్య,జోకు శంకరయ్య,జోకు జంగయ్య,కుక్కల వెంకటయ్య,చుక్క మారయ్య,కొంగరి సత్తయ్య,జోకు శంకరయ్య,ఐతురాజు లింగస్వామి,ఈదుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఐలయ్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌను

మండలం లోని కొలనుపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం, రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమాల అశోక్, నాయకులు గాదె సోమిరెడ్డి, డాక్టర్ రమేష్, బాలరాజు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్

- కొండమడుగు నరసింహ

నవతెలంగాణ-భువనగిరి

భారతదేశ ప్రజల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం యువత పనిచేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ పార్లమెంట్లో ప్రజా సమస్యలపై ప్రస్తావించారన్నారు.

అధికారుల ఆధ్వర్యంలో

డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వారి విగ్రహానికి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజులు రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, తహసీల్దార్ వెంకటరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కుంభం

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకై మనం అందరం కృషి చేయాలి అని తెలియజయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు గారు ఎంపీపీ నరాల నిర్మల గారు పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ సీనియర్ నాయకుడు దొనకొండ రాములు బిస్కుంట్ల సత్యనారాయణ, మజర్ నక్కల ఆదినారాయణ, మహిళా అధ్యక్షురాలు కల్య స్వాతి, భువనగిరి వెంకటరమణ, గ్యాస్ చిన్న తాడూరు నరసింహ, పిట్టల బాలరాజు, చిక్కుల వెంకటేష్, బెండ శ్రీకాంత్ చుక్క స్వామి పల్లెర్ల యాదగిరి పోకల యాదగిరి ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



భువనగిరి....

'జగ్జీవన్ రామ్ ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలి

హక్కుల కోసం బిక్షమెత్తడం కాదు పోరాడి సాధించుకోవాలని పిలువునిచ్చిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన ఆశయాలకనుగుణంగా నేటి యువత పనిచేయాలని మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు నాగారం అంజయ్య, దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్యలు అన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగాం పాండు,ఈరపాక నర్సింహ, పడిగల రేణుక ప్రదీప్ సిర్పంగా శివలింగం,ఇటుకల దేవేందర్ ,కర్తల శ్రీనివాస్ ఎవి కిరణ్ , ఎర్ర మహేష్ ,కొల్లూరి హరీష్ ,బర్రె నరేష్, వనం రాజు, బట్టు మహేందర్, నాగరం శంకర్ , సిర్పంగా సుభాష్ ,కుతాడి సురేష్, బొల్లెపల్లి అశోక్ ,పిట్టల బాలరాజు, ఎండీ కరీం ,కొండమడుగు నర్సింహ ,సున్నం నర్సింహ,బొడ్డు క్రిష్ణయ్య,అందే శంకర్ ,కుశంగాల రాజు,వడిచెర్ల కృష్ణ ,నాగరం నీరజ్ ,వడ్డేపల్లి దాస్,గ్యాస్ చిన్న,బర్రె ప్రభాకర్ ,గోపి రాజు ,దర్గాయి దేవేందర్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ కార్యాలయాలలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు నిర్వహించని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. జగ్జీవన్ రావ్ జయంతి పురస్కరించుకొని ఆయన మాట్లాడారు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జగ్జీవన్ జయంతి నిర్వహించలేదని ఒకవేళ నిర్వహించిన కిందిస్థాయి ఉద్యోగులు మాత్రమే చేశారని ఆరోపించారు.

చౌటుప్పల్: పట్టణకేంద్రంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్గౌడ్ మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలు, నిమ్నజాతుల కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, జాయింట్ సెక్రటరీ జెల్ల రమేష్, సీనియర్ న్యాయవాదులు బాల్యం వెంకటాచలం, యనమాల నాగరాజు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ మక్తాల నర్సింహాగౌడ్, జక్కర్తి శేఖర్, ఐతగోని శ్రీకాంత్గౌడ్ పాల్గొన్నారు.



చౌటుప్పల్....

అడ్డగూడూరు : మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు యువకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడు బాబు జీవన్రామ్ అన్నారు, బాబు జగ్జీవన్రామ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలోబాలెంల బాబు మహాజన్, బుర్రు అనిల్ కుమార్, మాదాను అంతోని, గూడెపు నరేష్, బాలెంల అరవింద్, శాంతి కుమార్, అబ్బులు, కిరణ్, సతీష్, వెంకటేష్, యాదగిరి, బాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సన్నాహక సమావేశం

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో శుక్రవారం తుక్కుగూడలో జన జాతర భారీ బహిరంగ సభకు సన్నాహక సమావేశం నిర్వహించారు.ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ మాట్లాడుతూ భారీ ఎత్తున మండలం నుంచి తరలి చేయాల్సిందిగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు బుడిగే పెంటయ్య గౌడ్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి మహిళా అధ్యక్షురాలు రేణుక ఎన్ఎస్యుఐ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏఎస్ఐ ప్రకాశ్కు సన్మానం



నవతెలంగాణ-రాజపేట

రాజపేట పోలీస్ స్టేషన్కు ఏఎస్ఐ గా ప్రకాశ్ శుక్రవారం విధుల్లో చేరగా పలువురు శాలువాతో సన్మానించారు.. గతంలో ఇదే పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలందించగా తిరిగి ఏఎస్ఐ గా రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాల తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జస్వంత్, రెడ్డి బోయిన రాజు, బొడ్డు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండ లంలోని మునిపంపుల గ్రామానికి చెందిన గీత కార్మికుడు కునూరు పాండు వృత్తిలో భాగంగా శుక్రవారం తాడిచెట్టుఎక్కి మెర పెడుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తీవ్ర గాయాలు కావడంతో తోటిగీత కార్మికులు, కుటుంబ సభ్యులు కలిసి రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పులిబిక్షం, మండల నాయకులు తోలుపునూరు శ్రీనివాస్, భావండ్లపల్లి బాలరాజు, బాలగోని మలయ్య, గంగాపురం సైదులు, మామిండ్ల రవి తేజ ప్రమర్శించారు. ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని, ప్రమాదాల నివారణకు సేఫ్టీ మోకులు అందించి గీత కార్మికుల ప్రాణాలు కాపాడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఎక్స్గ్రేషియా నెలరోజుల లోపే బాధిత కుటుంబానికి అందించాలని కోరారు.



యువత ప్రామాణిక లక్ష్యాన్ని పెట్టుకోవాలి

- తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎంఏ.కరీం

నవతెలంగాణ-భూదాన్పోచంపల్లి



యువత వ్యక్తిగత జీవితంలో నిర్దిష్ట ప్రామాణిక లక్ష్యాన్ని ఏర్పరచుకొని వృత్తిపర ప్రావీణ్యతతో సాధిం చాలంటే లక్ష్య నిర్దేశంలో ఎదురయ్యే అవాంతరాలను స్వీయ సాధన పద్ధతులు పాటించి ఆత్మవిశ్వాసంతో అధిగమించాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎంఏ.కరీం అన్నారు. శుక్రవారం మండలంలోని తెలంగాణ ప్రభుత్వ పంచాయత్ రాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖ సహకరించే నిర్వహిస్తున్న స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో మార్కెటింగ్ ఆధారిత ఉపాధి స్వయం ఉపాధి రంగాలలో నూతన సాంకేతిక పద్ధతుల ద్వారా శిక్షణ పొందుతున్న యువతీ యువకుల కోసం లక్ష్య సాధనలో మనసు మానసికశక్తి అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్య సాధనలో ప్రామాణిక లక్ష్యాన్ని ఏర్పర చుకునే విధానాలు ,అవరో ధాలను అధిగమించే పద్ధతులను ప్రయోగాత్మకంగా డేమో రూపంలో ప్రద ర్శించారు. క్లిష్టమైన సమ యంలో తనను 9440488571 నెంబర్ పై సంప్రదించవచ్చునని డాక్టర్ కరీం తెలిపారు. సీనియర్ అంతర్జాతీయ స్థాయి మెజీషియన్ రామకృష్ణ ప్రదర్శించిన మ్యాజిక్ షో అందరిని ఆకట్టుకుంది. అనంతరం డాక్టర్ కరీంను, మెజిషియన్ రామకృష్ణలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ టీ.యస్.యస్.ఆర్. సాయిలక్ష్మి ఫ్యాకల్టీ వసంతరాణి, లలితారాణి, శైలజ, టీ.శ్రీనివాస్, దీప్తి, రాంకిషోర్, యస్.శ్రీనివాస్ రావు, వీ.వెంకటేశ్వర్లు, స్వామి, ఆలితో పాటు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడ జన జాతర సభను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



ఈ నెల 6న జరిగే తుక్కుగూడ జన జాతర సభను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. శనివారం పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సభలోనే ఇండియా కూటమి మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేయనుందన్నారు. కాంగ్రెస్ తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమని పేర్కొన్నారు. తొమ్మిదిన్నర ఏండ్ల బీజేపీ పాలనలో మోడీ, అమిత్షా ఏ పర్యటన చేసిన రాజకీయపరమైన అంశంతోనే ముడిపడి ఉంటుందన్నారు. దేవుని సెంటిమెంట్ తో ఓట్ల రాజకీయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇండియా కూటమితో జతకట్టడం వల్లనే ఢిల్లీ ముఖ్యమంత్రి క్రేజీవాల్ ను అరెస్టు చేశారని పేర్కొన్నారు. దేశంలో ప్రమాదంలో పడిన ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలన్నారు. బీజేపీ అధికారంలోకి రాకముందు 45 లక్షల కోట్లు ఉన్న అప్పు నేడు 100 లక్షల కోట్లకు చేరిందన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాలు, సామాన్య ప్రజలకు రక్షణ ఉండదని పేర్కొన్నారు. అసత్య ప్రచారాలు చేయడంలో బీఆర్ఎస్ కు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చన్నారు.కేసీఆర్ కుటుంబాన్ని ఈడి, ఫోన్ ట్యాపింగ్ కేసులు వెంటాడుతున్నాయన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రతి నియోజకవర్గంలో 50వేల ఓట్ల తేడాతో ఓడించిన వారికి బుద్ధి రాలేదన్నారు. ఈ సమావేశంలో భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవిందర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, టీపీసీసీ మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు అల్లుగుబెల్లి రవిందర్ రెడ్డి, చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నాయకులు మాద యాదగిరి, దూదిమెట్ల సత్తయ్య, సుంకర బోయిన నరసింహ, గాజుల సుకన్య, పన్నాల రాఘవరెడ్డి, యాస కరుణాకర్ రెడ్డి, కొమ్మనబోయిన సైదులు, గాధగోని కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-పెద్దవూర

వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సమ్మక్క సారక్క ఎక్స్రోడ్డు పొట్టిచేలిమ వద్ద చలివేంద్రం ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి తులసిరాం నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారి పై చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల అభినందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రమావత్ నారాయణ నాయక్, సల్ల హనుమంత రెడ్డి, శశిపాల్ రెడ్డి, మేకల శ్రీకాంత్, లాలు నాయక్, సీతారాం నాయక్, బాబు నాయక్, హనుమంతు నాయక్, శ్రీను నాయక్, సైదా నాయక్, బాలు నాయక్ పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వ మరమ్మతులకు నిధులు కేటాయించాలని వినతి

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చేగూరి మల్లేశం ఆధ్వర్యంలో పల్లె వంపు రైతులకు బునాదిగాని కాల్వ ద్వారా పూర్తి స్థాయిలో నీరు అందడం లేదని, మరమ్మతులు చేయడానికి నిధులు మంజూరు చేయాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి స్పందించి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సహకారంతో సాగు నీటి కాల్వలకు నిధులు మంజూరు చేయించి పూర్తి స్థాయిలో రైతులకు నీరు అందించడానికి ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేఖల ప్రభాకర్, రేఖల బాల్ రాజు, యానాల అశోక్ రెడ్డి, పడమటి సత్తి రెడ్డి, మద్ది యాదిరెడ్డి, చేగూరి యాదయ్య, జంగయ్య, పరమేశ, మోహన్, గణేష్ రెడ్డి, బాలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని రేణి కుంట పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలో 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు శుక్రవారం ప్రారంభించారు. రాజపేట, రేణి కుంట, బేగంపేట, చల్లూరు, రఘునాథపురం, దూది వెంకటాపురం,నమిల, కుర్రారం, పారుపల్లి, బొందుగుల, సోమారం, లక్ష్మక్కపల్లి, పాము కుంట, జాల, పుట్టగూడెం, సింగారం, నర్సాపురం పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ సిబ్బంది కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2203, బి గ్రేడ్ ధాన్యానికి2183 మద్దతు ధర పొందాలని పిఎసిఎస్ రేణికుంట సెక్రటరీ సిలివేరు చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వల్లూరు శివరాములు, ఏం బిక్షపతి, యాదగిరి, రేపు శ్రీశైలం, దయ్యాల సిద్ధులు, బుగ్గ నరసింహులు, నరసయ్య పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన బీర్ల



నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగుండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మతల్లి పూజల నిర్వాహకులు, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, గాడిపెల్లి శ్రావణ్, బల్ల యదేశ్, ఇంజన్ నరేష్, గణేష్, బక్కయ్య దొంకెనభాస్కర్, బింగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల దేవస్థానం నూతన కమిటీని శుక్రవారం జరిగిన సమావేశంలో చైర్మన్గా తుమ్మల వెంకటరెడ్డి, వైస్ చైర్మన్గా అందే మారయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి అనంతరెడ్డి, కోశాధికారి సింగిరెడ్డి గోపిరెడ్డి,కార్యదర్శి చిర్రగోని వెంకటేష్ యాదవ్ కమిటీ సభ్యులుగా సిద్ధ గొని ఉపేందర్ గౌడ్,కొమురెల్లి సంతోష్ రెడ్డి, బండారు భరత్ రెడ్డి, అంతటి వెంకటయ్య, కొమురెల్లి సతీష్ రెడ్డి,అందే రాములు, అనిల్ రెడ్డి,గోపాల్ రెడ్డి, శంకరయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈసం బాబు, మాజీ ఉప సర్పంచ్ మెట్టు పరమేష్ , శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ సామ రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు పట్టణంలో గురువారం రాత్రి జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ సైదులు, స్థానిక ఎక్సైజ్ పోలీసులతో కలిసి డ్రైవ్ లో భాగంగా 1,18 గ్రాముల గంజాయిని సుధీతు సాహూ వ్యక్తి వద్ద పట్టుకున్నారు. వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని రిమాండ్కు తరలించినట్టు ఎక్సైజ్ సీఐ దీపిక విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు నిరోషా, విజయ్, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శుక్రవారం రైల్వేస్టేషన్లో, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన అవసరం, రక్తదాన శిబిరం రైల్వే డివిజన్ పరిధిలో ఏర్పాటు చేశారు. ఉదయం 8.30 ని నుండి రక్తదానం శిబిరనికి, పెద్దసంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా డివిజనల్ సెక్రెటరీ కొత్త మురళీ కృష్ణ, ఆలేరు బ్రాంచ్ సెక్రెటరీ ఎం. యాదగిరి, బ్రాంచి చైర్మెన్ తిరుపతి, అఫీస్ బేరర్స్,ఎంప్లాయీస్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం)నాయకులు సైదులు మృతి

నవతెలంగాణ-మునగాల



మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సీపీఐఎం నాయకులు వీరబోయిన సైదులు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.ఆయన భౌతికకాయాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,మండల కార్యదర్శి చందా చంద్రయ్య సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు సైదులు పార్టీ, ప్రజాసంఘాల్లో చురుకుగా పనిచేశారని కొనియాడారు.ఆయన అకాల మృతి బాధాకరమన్నారు.సైదులు మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటన్నారు.ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, న్యూ డెమోక్రసీ నాయకులు ధరావత్ రవి,మాజీ సర్పంచులు వక్కవంతుల ప్రభాకర్ రావు, రావులపెంట వెంకన్న, రత్నరాజు,సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంభయ్య, మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, హుజూర్‌నగర్ సీపీఐఎం నాయకులు వెంకటనారాయణ పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- అదుపు లేని, అక్రమం అడ్డు చెప్పని అధికారం
- పర్మిషన్లు పగలేనా.. రాత్రి కూడానా!
- ప్రభుత్వం మారినా ఆగని ఇసుక దందా
- మామూళ్ల మత్తులో అధికారులు

నవతెలంగాణ-తిరుమలగిరి





తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి అనంతారం బిక్కేరు వాగు , తాటిపాముల గ్రామం నుండి ఇసుక దందా కొంతమంది ప్రజాప్రతినిధులు అధికారుల కనుసన్నల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. వారి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుంది. వీరికి అధికారుల సహాయ సహకారాలు పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి పగలు అనే తేడా ఉండదు ఆదివారం సోమవారం అనే పట్టింపు లేదు ఎల్లవేళలా నిరాటంకంగా విచ్చలవిడిగా ట్రాక్టర్‌ల ద్వారా ఇసుకను తోడేస్తున్నారు. అక్రమ దందాలను అడ్డుకునే యంత్రాంగమే లేదని ఇసుక దందాను ఆపే వారే లేరని ప్రభుత్వం మారినా ఇసుక దందా మాత్రం ఆగదనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇసుక దందా చేయాలంటే మామూలు జనాల వల్ల సాధ్యం కాదని ఒక ప్రజాప్రతినిధి అయితే పక్క లెక్క ప్రకారం సాగుతుందని అంటున్నారు. ఇసుక అక్రమ రవాణాలను నియంత్రించాలంటే జిల్లా ఉన్నత అధికారులు స్పందించి అడ్డుకట్ట వేయాలని ప్రజల ఆశిస్తున్నారు.

తొవ్వుకోండి తరలించుకోండి

తొవ్వుకుండి తరలించుకోండి కాసిన్ని పైసలు మాకు పంపండి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు అధికారులు. ఇసుక వినియోగం పై ప్రభుత్వ ఆంక్షలు విధించిన అధికారుల అండదండలతో ఇసుకాసురులు దర్జాగా దందా సాగిస్తున్నారు. అవసరాల నిమిత్తం పగలు పర్మిషన్లు తీసుకొని సాయంత్రం ఏడు ఎనిమిది గంటలైనా ఆపకుండా పగలు రాత్రి అనే తేడా లేకుండా ట్రాక్టర్లలో దర్జాగా ఇసుకను తరలిస్తున్నారు. రాత్రి వేళల్లో మున్సిపల్ కేంద్రం నుండి ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా అలసత్వం వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ కేంద్రంలో రాత్రి వేళలో పోలీస్ పెట్రోలింగ్ ఉన్నప్పటికీ కూడా ఇసుకరవాణ జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ యంత్రాంగం ఇసుకను తరలించకుండా అడ్డుకట్ట వేయడంలో విఫలమయ్యారని, ప్రతిరోజు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నుండి ట్రాక్టర్లు వెళ్తున్న వారిపై కేసులు నమోదు చేయడంలో విఫలమయ్యారని తెలుస్తుంది. ఇసుక ట్రాక్టర్ నడిపే వారికి ఏ విధమైన లైసెన్స్ లేకుండా నడుపుతున్నారని గ్రామంలో అతి వేగంగా వెళ్లడం మూలంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలుపుతున్నారు. కావున అధికారులు స్పందించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు : ఎస్సై సత్యనారాయణ



పర్మిషన్లు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తప్పవు.తిరుమలగిరి మండలానికి ఎస్సైగా చార్జి తీసుకున్న నాటి నుండి దాదాపు 23 కేసులు రిపోర్ట్ చేశా. రెండు లేదా అంతకంటే ఎక్కువమార్లు కేసులు నమోదైతే వాహనాన్ని బయటకు రాకుండా సీజ్ చేస్తాం.మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని, వాహనాలు ఇచ్చిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తాం.త్వరలోనే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటా.

బాబు జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో బీజేపీని ఓడించాలి

- రాజ్యాంగ రక్షణకు అందరూ ఐక్యం కావాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను లక్ష్యాలను సాధించాలంటే మతోన్మాద బీజేపీని ఓడించడానికి అందరూ ఐక్యం కావాలని కేవీపీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్‌తో కలిసి మాట్లాడారు. చెప్పులు కుట్టే అట్టడుగు తరగతిలో 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం చాంద్వా గ్రామంలో జన్మించిన బాబు జగ్జీవన్‌రామ్ అనేక అడ్డంకులను అధిగమించి భారత ఉప ప్రధానిగా ఎదిగారని చెప్పారు. ఆయన కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న కాలంలో అనేక మంది దళితులకు ఉపాధి చూపించారని తెలిపారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి కేంద్ర మంత్రులు బీజేపీ నేతలు దండలు వేసి దండాలు పెట్టి పూట గడుపుతున్నారని విమర్శించారు.ఆయన ఆశయాల్లో 5 పైసల వంతైన ఆచరించారా అని ప్రశ్నించారు. 20శాతం దళితులు ఉండగా వారికి బడ్జెట్లో కేటాయింపులు 20 శాతం ఎందుకు కేటాయించట్లేదని విమర్శించారు.ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఎందుకు రద్దు చేశారో చెప్పాలన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై 300 రేట్లు దాడులు పెరిగాయన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు అభద్రతలో జీవిస్తున్నారన్నారు.బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడం ఖాయమన్నారు.మతాన్ని దేవుడిని రాజకీయాల్లోకి జొప్పించి రాజకీయాల్ని కలుషితం చేయడం, విద్వేషాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టడం వంటి కుట్రలు, కుతంత్రాలకు తెరలేపుతున్నారని విమర్శించారు.బీజేపీ పాలనలో దళితులు, గిరిజనులు, మహిళలు,ఆదివాసీలకు ఏమాత్రమూ రక్షణ లేదన్నారు.రాజ్యాంగ రక్షణకు బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర్‌రావు,రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుశరాములు, గుండెపంగు సాహితీ సంస్థ కన్వీనర్ వరకుమార్, కేవీపీఎస్ జిల్లా నాయకులు మీసాల వీరబాబు, ఇరుగురమణ,ఇరుగు జ్యోతి, పెద్దపంగరాజు,నెమ్మాది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపయోగంగా నీటితొట్లు

నవతెలంగాణ-నాంపల్లి



ఎండాకాలంలో మూగజీవాల దాహార్తిని తీర్చడానికి ప్రభుత్వ ధనంతో నిర్మించిన నీటి తోట్లు గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో ఎండిపోయి ఎందుకు పనికిరాకుండా నిరుపయోగంగా మారాయి. మండల కేంద్రంతో పాటుగా దాదాపు అన్ని గ్రామపంచాయతీలలో 2015 సంవత్సరంలో ఉపాధి హామీ నిధులతో మూగజీవాల దాహార్తిని తీర్చడం కోసం నీటి తోట్లను నిర్మించడం జరిగింది. ఆ నీటి తొట్లు కొన్ని వేల మూగజీవాలకు దప్పిక తీర్చడంతో పాటుగా ప్రజలకు అవసరాలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. కానీ నేడు అవి ఏ గ్రామపంచాయతీలో చూసిన పంచాయతీ అధికారుల నిర్వహణ లోపంతో, నిర్లక్ష్యంతో ఉపయోగములో లేక ఎండిపోయి, చాలా నీటి తోట్లు కొంత భాగం ధ్వంసమైపోయి, కొన్నిచోట్ల ముళ్ళ పొదలలో వృథాగా పడి ఉన్నాయి. వాటిని చూస్తే మూగజీవాల పట్ల గ్రామపంచాయతీ అధికారులకు ఉన్న శ్రద్ధ, వారి పనితీరు, నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతున్నది. ప్రస్తుతం చాలా గ్రామాలలో వ్యవసాయ పొలాల వద్ద బోర్లు ఎండిపోయి పశువులు తాగడానికి కూడా నీళ్ల లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని మూగజీవాల దాహన్ని తీర్చడానికి ప్రతి గ్రామంలో గతంలో నిర్మించిన నీటితోట్లను పునరుద్ధరించి ఉపయోగంలోకి తీసుకువచ్చి, అవసరమైన చోట నూతన నీటి తోట్లను నిర్మించి పశువులు, మేకలు, గొర్లు, బర్రెలు, కోతులు, పక్షులు, ఇతర మూగజీవాల దాహార్తిని తీర్చాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

బీఆర్ఎస్‌కు భారీ షాక్

- మూకుమ్మడిగా రాజీనామాలు
- అనుముల జెడ్పీటీసీ,జెడ్పీ వైస్‌చైర్మెన్ ఈరిగి పెద్దులు
- పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి,గుర్రంపోడ్ ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు
- రాజీనామా చేసిన వారంతా శాసనమండలి చైర్మెన్ గుత్తా అనుచరులే

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన జెడ్పీటీసీలు,ఎంపీపీలు,ఎంపీటీసీలు వారి పదవులతో పాటు బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి శుక్రవారం రాజీనామా చేశారు.శుక్రవారం నందికొండ మున్సిపాలిటీలోని రెడ్డి సంక్షేమసంఘం ఫంక్షన్‌హాల్‌లో పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనేకమంది ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు అందరం మూకుమ్మడిగా రాజీనామా చేశామన్నారు.నాగార్జునసాగర్ నియోజకవర్గ వాసి అయిన జానారెడ్డి తనయుడు రఘువీర్‌రెడ్డి నలగొండ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్‌బరిలో దింపిన సందర్భంగా తాము బీఆర్ ఎస్‌కు రాజీనామా చేసి రఘువీర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్నామన్నారు. పదవులకు ఆశపడి పార్టీ మారడం లేదన్నారు. నియోజకవర్గంలో మండలాలు, గ్రామాలు మున్సి పాలిటీలు అభివృద్ధి కొరకు మాత్రమే కాంగ్రెస్‌కు మద్దతు తెలిపేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.గత ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న ఇందిరమ్మ 6 గ్యారంటీ పథకాలతో మరింత అభివృద్ధి చెందడానికిగాను త్వరలో కాంగ్రెస్‌లో చేరబోతున్నట్టు ప్రకటించారు.రాజకీయ కురువృద్ధులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరుజైవీర్‌రెడ్డి ల ఆధ్వర్యంలో పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్‌కు, పదవులకు రాజీనామా చేసిన వారిలో పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, త్రిపురారం మండల నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి. గుర్రంపోడు ఎంపీపీ వెంకటేశ్వర్లు, అనుముల జెడ్పీటీసీ ఇరిగిపెద్దులు ఉన్నారు.





మట్టి ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో చెరువుమట్టిని అక్రమంగా అమ్ముకుంటున్నట్టు విషయం తెలుసుకున్న గ్రామస్తులు ట్రాక్టర్లను శుక్రవారం అడ్డుకున్నారు.వేసవికాలం రావడం చెరువులలో నీరు లేకపోవడంతో అక్రమార్కులు గుట్టలను వదిలి చెరువులపై పడ్డారు. ఎక్కడ చెరువు కనిపిస్తే అక్కడ మట్టిని తోడేస్తూ మట్టిని 600 నుండి 1000 రూపాయల వరకు ట్రాక్టర్ ట్రక్కుల లెక్క అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రశ్నించిన వారిపై తిరగబడుతున్నారు. కేసులు పెట్టడానికి కూడా వెనకాడనీ పరిస్థితి నెలకొన్నది. అదే తంతు మండల పరిధిలోని పాత గుడిబండ జరుగుతుంది.గ్రామంలో పొలాలకు గ్రామానికి ఉపయోగపడాల్సిన మట్టిని టోకెన్లతో ట్రిప్పుల లెక్క కోదాడ పట్టణంలో అమ్ముకోవడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నించడంతో పాటు జేసీబీని అడ్డుకున్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఈర్ల ఉదయ్‌రెడ్డి, బత్తుల నర్సిరెడ్డి మాట్లాడుతూ కొంతమంది గత ప్రభుత్వ హయాంలో కొంతమంది అక్రమార్కులు ఇలా మట్టిదందా చేసి అప్పటి నాయకులకు తలవొంపులు తెచ్చారన్నారు.ప్రస్తుతం అలానే ప్రస్తుత ప్రజాప్రతినిధులకు తలవొంపులు చేస్తున్నారని అన్నారు. ఏది ఏమైనా గానీ ప్రభుత్వ భూములలోని మట్టిని, చెరువు మట్టిని అమ్ముకోకుండా కాపాడాలని కాపాడాలని గుడిబండ గ్రామస్తులు కోరుతున్నారు.

కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

త్రిపురారం:పార్లమెంట్ ఎన్నికలల్లో ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. శుక్రవారం మండలకేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల కార్యాలయాన్ని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ప్రారంభించారు.రూప్లతండా, కాన్యతండా నుండి పలువురు ఎమ్మెల్యే అధ్వర్యంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగార్జున సాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ చాలా బలంగా ఉందన్నారు. నల్గొండ పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక మెజార్టీ కోసం కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, ఎంపీపీ పాండమ్మ జెడ్పీటీసీ భారతి, మంగ్తానాయక్, జయరాంనాయక్, రవి నాయక్, ఉపసర్పంచ్ పకీర, లక్మ, స్వామి, హరజ, మక్త, బిచ్చ, బద్యా, హర్యా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో రాజ్యాంగం

- ఈ స్వేచ్ఛకు కారణం మహనీయులే
- 13న నల్గొండలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సెమినార్, రక్తదాన శిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రస్తుతం సమాజంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు వెనుకబడిన తరగతులు ఇంత స్వేచ్ఛగా బతకడానికి కారణం మహనీయులని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడల పరుశురాములు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలో ఆ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగే బ్లడ్ డొనేషన్ కార్యక్రమం జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్న భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఆలోచన విధానాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను భారత రాజ్యాంగాన్ని మార్చే పరిస్థితిలో ఉన్నారని ఆరోపించారు. అంబేద్కర్ ఆశయాలు నిలబడాలంటే భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఆయన కోరారు ఇప్పటికైనా దేశంలో ఉన్నటువంటి వెనకబడిన తరగతుల ప్రజలందరూ మేలుకోవాల్సిన అవసరముందన్నారు ,ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య మాల మానాడు జాతీయ నాయకులు ముండ్ల గిరి కాంతయ్య కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు దైద దేవయ్య బొంగరాల వెంకటయ్య విద్యార్థి నాయకులు క్రాంతి రణధీవే రమేష్ తదితరులు పాల్గొన్నారు.





మానవత్వానికి మారుపేరు వెంపటి గ్రామం

నవతెలంగాణ-తుంగతుర్తి

సోషల్ మీడియా వేదికగా యువత గ్రామ ప్రజలు ముందుకు రావడం, పార్టీలకు అతీతంగా కలుపుకొని అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహించడం,మండల పరిధిలోని వెంపటి గ్రామం యొక్క ప్రత్యేకత. మండలపరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన గోరోజు అశోక్(32) బుధవారం వడదెబ్బతో మృతి చెందాడు.వృత్తిరీత్యా అశోక్ లారీ డ్రైవర్,ఇతని తండ్రి చిన్నతనంలో మరణించగా తల్లి, నానమ్మల పోషణ అశోక్ చూసుకుంటున్నాడు.ఈ క్రమంలో అశోక్ మరణంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వృద్ధాప్యంలో ఉన్న ఆ ఇద్దరి పరిస్థితి గమనించిన గ్రామ యువకులు సోషల్ మీడియా ద్వారా ముందుకొచ్చారు.మన ఊరు వెంపటి అనే వాట్సాప్ గ్రూప్‌లో ఒక మెసేజ్ పెట్టడంతో సోషల్ మీడియా వేదికగా యువత సంఘటితమై వివిధ వృత్తులలో ఉన్నవారు, గ్రామపెద్దలు, విద్యార్థులు సైతం ముందుకు వచ్చి సుమారు రూ.లక్ష సమకూర్చి మృతుని కుటుంబానికి అందించారు.కష్టకాలంలో సహాయం అందించిన చిన్ననాటి స్నేహితులను ,యువకులను, గ్రామ పెద్దలను వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులు అభినందించారు.వెంపటి యువత సమాజ సేవ చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

- ఇఫ్తార్ విందులో సీఎల్పీ మాజీ నేతజానారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక చిన్న మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ నాగర్జున సాగర్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి కుందూరు జైవీర్ రెడ్డి, నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోని మైనార్టీలకు రక్షణ కలుగు తుందన్నారు. ముస్లింలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. కుల మతాలకతీతంగా అన్ని అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, రామలింగయ్య, దైదా సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేం దర్‌రెడ్డి, నూకల వేణు గోపాల్‌రెడ్డి, పొదిల శ్రీనివాస్, ఎండి సలీం, ఎండి అరిఫ్, ఎండి జాని, మొయిజ్, చలపతి రావు, జగ్గారెడ్డి, మహబూబ్ అలీ, అర్జున్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ చట్టాన్ని రక్షించుకుందాం

- వ్యకాస మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ

నవతెలంగాణ-నల్లగొండటౌన్



వామపక్ష పోరాటాల ఫలితంగా చేసిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ పిలుపునిచ్చారు. శుక్రవారం నలగొండ మండలం దండెంపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీకి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్న బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టంలో నిర్దేశించిన మౌలిక సదుపాయాలు మంచినీరు, పనిముట్లు, మెడికల్ కిట్టు, దూర ప్రాంతాలకు వాహన సదుపాయం కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 రూపాయలు, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆ దండెంపల్లి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ మండల కార్యదర్శి గోలి నరసింహ, చింతపల్లి సైదమ్మ, రేణుక, మల్లెబోయిన ఇందిరా, గోపగోని కవిత, వెంకన్న లింగమ్మ భాగ్య ,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

అల్వాలలో ఘనంగా వార్షికోత్సవం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



మండలంలోని అల్వాల ప్రాథమికొన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా వార్షికోత్సవం నిర్వహించారు.ముందు సర్వతి చిత్ర పటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తరిరాము మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజంలో చెడు అలవాట్లతో విద్యార్థులు పెడదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .వారిని మార్చాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉన్నదన్నారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఫణి కుమార్ మాట్లాడుతూ అల్వాలలో వార్షికోత్సవం కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించడం హర్షణీయమన్నారు.గ్రామానికి చెందిన ఎన్నారై వేణుగోపాల్ రెడ్డి విద్యార్థులకు 35వేల వ్యయంతో స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అతిథులకు దాతలను శాలువా మేమెంటోతో సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపోలు పరమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ వై శ్రీనివాస్, గ్రామ పెద్దలు పెంకిస్ పాపిరెడ్డి, పిసికా కొండల్ రెడ్డి. కార్టూన్ లిస్ట్ వడ్డేపల్లి వెంకటేష్, పిశిక బిక్షా రెడ, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు మొక్క పరుశురాం గౌడ్ ప్రధాన కార్యదర్శి ఆవుల మధుసూదన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొంగరి సత్యనారాయణ, కాటేపల్లి సత్యనారాయణ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు కాపాడాలి

- జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం

నవతెలంగాణ-చండూర్

చండూరు మున్సిపాలిటీలో వెంచర్లల్లో మున్సిపాలిటికి కేటాయించిన పది శాతం భూమి అన్యాక్రాంతం కాకుండా అధికారులు కాపాడాలని జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం డిమాండ్ చేశారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో సుమారు 20 వెంచర్లు ఉన్న ఎక్కడ 10 శాతం భూమి కనబడుతలేదని అన్నారు.కొంతమంది జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు నకిలీ పత్రాలు సృష్టించి తమ పేర రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అన్నారు.అదేవిదంగా కొత్తగా చేసిన వెంచర్లల్లో ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని ప్లాట్లు చేసి అమ్ముతున్నారని పశువుల ఆసుపత్రికి కేటాయించిన 1000 గజాల స్థలాన్ని కొందరు ఆక్రమించారని ఆరోపించారు.ఈ అక్రమనదారులపై పూర్తి వివరాలతో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు. భవిష్యత్ అవసరాల కోసం అధికారులు ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాదినపరుచుకోవలని అధికారులను కోరారు.కార్యక్రమంలో ఎంపిటిసి గోరిగే సత్తయ్య,అవ్వారు శ్రీనివాస్,చేపురి యాదయ్య, కావలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

శనివారం | ఏప్రిల్ 06. 2024 | www.navatelangana.com

వేతనాల కోసం జీపీ కార్మికుల ధర్నా



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు అందజేయాలని అధికారులను కోరుతూ శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కారోబార్ బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు యజ్ఞనారాయణ మాట్లాడుతూ గత ఐదు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని కార్మికుల సమస్యలను ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ప్రవీణ్, కే. సతీష్ లక్ష్మణ్, ఏ మధు, శ్రీను, అలివేలు, సాలమ్మ,భారతమ్మ, మంగమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసమే ఉచితమెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-పెద్దవూర

ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు మండల వైద్యదికారి డాక్టర్ నగేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోమటికుంటతండా పంచాయతీ పరిధిలోని బాసోనిబావి తండాలో ఉచిత వైద్య క్యాంపు నిర్వహించి మాట్లాడారు. బాసోని బావి తండాలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి మంచిస్పందన వచ్చినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలంతా వివిధ రకలైన వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు..మొత్తం 85 మందికి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అందులో 14 మంది జ్వర బాధితులకు పరీక్షలు నిర్వహించామన్నారు. మరో 36 మందికి రక్త నమూనాలు నిర్వహించి నల్గొండ ప్రభుత్వాస్పత్రికి శాంపిల్స్‌ను పంలించామని తెలిపారు. మరో 40 మంది వివిధ రకాల నొప్పులతో బాధాడుతున్నారని వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంఓ దుర్గయ్య, సిబ్బంది వాసుదేవారెడ్డి,ఏఎన్ఎం విజయలక్ష్మి, రమావత్ శ్రీనివాస్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు లక్ష్యం..
3.54 లక్షల మెట్రిక్‌టన్నులు

- రబీధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి
- జిల్లాలో 281 కేంద్రాల ఏర్పాటు
- జిల్లాలో వరిసాగు విస్తీర్ణం అంచనా 3,82,545
- ధాన్యం దిగుబడి అంచనా 8.80లక్షల మెట్రిక్ టన్నులు



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రబీసీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు 281 కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి ప్రారంభించారు. ఈ కేంద్రాల ద్వారా 3.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని నిర్దేశించారు. 3,82,545 ఎకరాలలో వరిసాగు యాసంగి సీజన్‌లో సాగు చేసిన వరిధాన్యం కొనుగోలు కోసం జిల్లా యంత్రాంగం ప్రణాళిక రూపొందించింది. జిల్లాలో రబీ సాధారణ వరిసాగు 3,85,456 ఎకరాలుగా ఉండగా ఈ సీజన్‌లో 3,82,545 ఎకరాలలు వరిపంట సాగైనట్టు వ్యవసాయ శాఖ అధికారులు తేల్చారు. ఈ సీజన్‌లో హెక్టారుకు సన్నరకాలు 2.2 మెట్రిక్‌టన్నులు, దొడ్డు రకాలు హెక్టారుకు 2.4 మెట్రిక్ టన్నుల చొప్పున దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ లెక్కన జిల్లాలో సాగైన 3,82,545 ఎకరాలలో 8,83,333 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అయితే రైతులు తమ అవసరాల కోసం తమ వద్ద ఉంచుకునే ధాన్యంతో పాటు స్థానికంగా వ్యాపారులకు, మార్కెట్, మిల్లుల్లో విక్రయించే ధాన్యం దాదాపుగా 5,07,721 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉంటుదని అంచనా. మిగిలిన 3,54,896 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకేంద్రాలకు తరలిస్తారని అంచనా వేస్తున్నారు.

281 కేంద్రాల ఏర్పాటు...

వ్యవసాయ శాఖ అంధించిన నివేదిక ప్రకారంగా 3,54,896 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు జిల్లావ్యాప్తంగా 281 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో సహకార సంఘాల ద్వారా 85 కేంద్రాలు, ఐకేపీ ద్వారా 183, డీసీఎంఎస్, మెప్మాల ద్వారా 13 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 'ఏ' గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర క్వింటాకు రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 చొప్పున కొనుగోలు చేయనున్నారు.

ఏప్రిల్ 1 నుంచి కొనుగోళ్లు అనుకున్న,

ఈ సీజన్ ఇప్పటికే జిల్లావ్యాప్తంగా వరికోతలు ప్రారంభమయ్యాయి. కాగా ప్రభుత్వ కొనుగోలుకేంద్రాలను ఏప్రిల్ 01 నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. అనుకున్నట్టుగానే కేంద్రాలు ప్రారంభమైన కొనుగోలు మాత్రం ప్రారంభం కాలేదు. కాగా ఈ మాసంలో 1.24 లక్షల మెట్రిక్ టన్నులు, మేలో 1.41 లక్షల మేట్రిక్ టన్నులు, జూన్‌లో 88.72 వేల మెట్రిక్‌టన్నులు కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు.

గత రెండు సీజన్లలో కొన్నది కొంతే..!

2022-23 రబీ, 2023-24 ఖరీఫ్ సీజన్లలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలపై రైతులు పెద్దగా ఆసక్తి చూపలేదు. ఎక్కువ శాతం మంది ప్రైవేట్ వ్యాపారుల వైపే మొగ్గు చూపడంతో కొనుగోలు కేంద్రాల లక్ష్యం నెరవేరలేదు. 2022-23 రబీలో జిల్లాలో ధాన్యం సేకరణకు ప్రభుత్వం 271 కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేసింది. 5.85లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కానీ 3.61లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించింది. అదే విదంగా 2023-24 ఖరీఫ్‌లో కూడా అనుకున్న లక్ష్యం చేరలేదు. 4.15 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా 240 కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు ఏసి 1.80లక్షల మెట్రిక్‌లన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

జిల్లాలో ధాన్యం కొనుగోలుకేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభించామని కొనుగోలులో సమస్యలు తలెత్తితే కంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368ను సంప్రదించాలని కలెక్టర్ ఎస్.వెంకటరావు సూచించారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర గ్రేడ్ ఏ రకం ప్రతి క్వింటాకు రూ.2,208, సాధారణ రకానికి రూ.2,183 పొందాలని కోరారు. వేసవి దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు, హమాలీలకు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.

ప్రయివేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలని వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పలు ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ వైద్యశాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చి ఆస్పత్రికి వెళ్లినా అవసరం ఉన్నా.. లేకున్నా అన్ని పరీక్షలు చేయించాల్సిందేనన్నారు. కనీస వసతులులేని ఆసుపత్రుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్ఎంపీలకు, పిఎంపీలకు కమిషన్ల ఎర చూపించి పేషెంట్లను తమ ఆసుపత్రులకు రప్పించుకుంటున్నారు. ఆసుపత్రులతో పాటు రక్త పరీక్షలు, ఎక్స్‌రే క్లినిక్‌లు యథేచ్ఛగా వారికి ఇష్టం వచ్చినట్లు ఫీజులు దండుకుంటున్నారన్నారు. ప్రయివేట్ ఆస్పత్రిలో ఏ పరీక్షకు ఎంత ఫీజు వసూలు చేయాలి? ఏ చికిత్సకు ఎంత డబ్బు చెల్లించాలనే బోర్డులను ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. కానీ ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య చికిత్స కోసం దేనికి ఎంత చెల్లించాలి? అనే సూచికబోర్డులు లేకపోవడంతో గ్రామీణ నిరక్షరాస్యులైన పేద ప్రజలను దొరికిన కాడికి దోచుకుంటున్నారన్నారు. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న డయాగ్నస్టిక్స్, ఫిజియోథెరపీ, ల్యాబ్‌లు ఫీజుల విషయంలో కూడా అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కానింగ్ సెంటర్లు నడవడం లేదన్నారు. సేవాభావంతో చేయాల్సిన వృత్తి ధనార్జనే ధ్యేయంగా నడుస్తుందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో విక్రమ్, నర్సింహ ఉన్నారు.

ప్రజా, రైతు వ్యతిరేక ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

- రాష్ట్రంలో కరువు ఒక నాటకం, బూటకం, కృత్రిమం
- బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజా రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు, రైతులు తగిన గుణపాఠం చెప్పాలని బిజెపి జాతీయ నాయకులు మురళీధర్ రావు అన్నారు. బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్గొండ జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సత్యాగ్రహం ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు వచ్చిన వాగ్దానాలను నమ్మి ప్రజలు రైతులు బిఆర్ఎస్ నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలపై వ్యతిరేక తీర్పునిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ప్రజలు రైతుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలన పూర్తయిన రైతు సమస్యలపై నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు, రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఏర్పడిన ప్రభుత్వం పాలనలో వాగ్దానాల అమలులో పూర్తిగా విఫలమైందని, వాగ్దానాలకు, వ్యవహారాల అమలకు పూర్తిగా తేడా ఉందన్నారు. రైతులకు 2లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలు, 60 అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తుందని రైతులకు కింటాకు రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంట ఎండిపోయిన రైతులకు ఎకరాకు 25 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పక్షాన బీజేపీనిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కే టాక్స్, యు టాక్స్, జే టాక్స్, ఆర్ టాక్స్, పేరుతో కమిషన్లు దండుకుంటున్నారన్నారు. జిల్లాలో కుటుంబ పాలనను అంతం చేయడానికి యువత ప్రజలు రైతులు సిద్ధంగా ఉన్నారని గల్లీలో ఎవరున్నా.. ఢిల్లీలో మాత్రం కాషాయ జండా ఎగరాలని కోరుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, లాలూ నాయక్ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంకణాల నివేదిత రెడ్డి, దళిత మోర్చ నాయకులు నాయకులు పోతెపాక సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, కోశాధికారి పకీరు మోహన్ రెడ్డి, కార్యదర్శి పాశం శ్రీనివాస్ రెడ్డి, గడ్డం మహేష్, అధికార ప్రతినిధి పెరిక ముని, అసెంబ్లీ కన్వీనర్ భూపాల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-భువనగిరి

మండలంలోని తాజుపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని ముస్లిం 100 కుటుంబాలకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది లాగా ఈ సంవత్సరం కూడా రంజాన్ పండుగ సందర్భంగా తన సొంత నిధులతో నిత్యావసర సరుకులను అందజేశామని తెలిపారు. రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నారు. అనంతరం ముస్లిం కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు ఎస్.కె యాకూబ్, ఎస్.కె జాంగిర్, ఎస్.కె అహ్మద్, ఎస్కే కరీం, ఎస్కే షరీఫ్, ఎస్.కె రెహమాన్, రషీద్ నాయకులు వరిగంటి రమేష్ గౌడ్ రాంపల్లి అరుణ్ కుమార్ పండుగ కిరణ్ సోమన నగేష్ బొమ్మారం బాలరాజు ర్యకాల నరసింహ ఉడుత రాజు బిట్యూరి లక్ష్మణ్ బిట్యూరి బాలరాజ్ దేవునూరి బాలయ్య బిట్యూరి బిక్షపతి వరిగంటి విట్టల్ పాల్గొన్నారు.

దర్గా గంధం ఉత్సవాల్లో ప్రభుత్వ విప్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మండలంలోని శర్బనాపురం గ్రామ సమీపంలోని జిందేషా మాదార్‌బాబా దర్గాలో శుక్రవారం జరిగిన గంధం ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బీర్ల ఐలయ్యకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుదగాని సత్యరాజయ్య జిందాషే మాధర్ బాబా దర్గా నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ- చిట్యాలటౌన్

అణగారిన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త డా.బాబూ జగ్జీవన్ రామ్ అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, విగ్రహ వ్యవస్థాపక కన్వీనర్ పోకల దేవదాసులు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం కెవిపిఎస్, వివిధ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, యం ఆర్ పి యస్ జిల్లా నాయకులు మేడి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెమిడాల లింగస్వామి,బోడ శ్రీను, యేసు, శ్రీకాంత్, గణేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు మహేష్,బరాల యాదగిరి, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని పెద్ద కాపర్తి లో బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కంచర్ల గౌతంరెడ్డి, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, మాజీ వార్డు సభ్యులు ఏర్పుల దామోదర్, వివిధ పార్టీల నాయకులు గుత్తా లవ కుమార్ రెడ్డి, ఏర్పుల గణేష్, ఓర్సు సైదులు, ఊటుకూరి రమేష్, మంత్రి స్వామి, ఏర్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజశేఖర్, జనార్దన్, కోట అంజి,రజిని నాగమణి మౌనిక, అనుష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : జగ్జీవన్ రావు జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు వై జంక్షన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఆయా పార్టీల నాయకులు ప్రజా సంఘాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జగ్జీవన్ రావ్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జె.రాజు, టి.అశోక్,, వి.మట్టయ్య, యం.కొండల్, యం.కాంతయ్య,, కొడిరెక్క మల్లయ్య, టి.సైదులు, ఎన్.నాగభూషణం, టి. అంజి, యం.శ్రీను, డి.నాగేష్, కే.హరీష్, జి.రాజు, మురళి, వి. సైదమ్మ, ఎస్.నాగరాజు, వెంకటేశ్వర్లు జయరాజు, కొండల్ పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి జాతీయఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, నియోజకవర్గం ఇన్ ఛార్జ్ బంటు వెంకటేశ్వర్లు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణకన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్యక్షత న జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు నసీరొద్దీన్ బాబా రాష్ట్ర దళిత విభాగం అధికారప్రతినిధి నూకపంగు కాశయ్య రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షులు ఏచూరి అనంతరాములు,మచ్చా సైదులు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోగుల సైదులు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు చవల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ సోషల్ మీడియా అధ్యక్షులు రావిరాల నాగేందర్, గర్దాస్ ప్రభాకర్ గంధం సత్యనారాయణ సజ్జల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో...డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఎన్టీఆర్ కాంప్లెక్స్ లైట్ మోటార్స్ వెహికల్ దగ్గర ఘనంగా నిర్వహించి నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి లు ఎండి సయ్యద్ ధీరావత్ లింగానాయక్ జిల్లా యాదగిరి ఏఐటీయూసీ నాయకులు వలపట్ల వెంకన్న హస్గర్ చోటు శ్రీనివాసరాజ బండి బాబా సత్తార్ భాయ్ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో.. స్థానిక వై జంక్షన్ వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఆర్ కె చిన్నపంగు శ్రవణ్ ,తదితరులు పాల్గొన్నారు.



నల్గొండ కలెక్టరేట్ : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ దాసరి హరిచందన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్ది సుమన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాడుగులపల్లి జెడ్పిటిసి సైదులు, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రావ్ చిత్రపటానికి నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి లచ్చిరెడ్డి, విగ్రహ కమిటీ చైర్మెన్ ఎదుళ్ళ పృథ్వీరాజ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, ధర్మసమాజ్ పార్టీ మండల నాయకులు ఇరిగి సుధాకర్, అడ్వకేట్ కోరే శ్రీనివాస్, కర్నే యాదయ్య, గాదెపాక రవి, బుషిపాక నరసింహ, నేరళ్ల రవి, గడ్డం శ్రీను, ఎదుళ్ళ వెంకటయ్య,తరులు పాల్గొన్నారు.

నల్లగొండటౌన్ : నల్లగొండ మండలంలోని 12వ బెటాలియన్‌లో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కమాండెంట్ సత్య శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ కె.వి రవిచంద్ర , ఆర్.ఐ.లు ఆర్.ఎస్.ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



నకిరేకల్ : జగ్జీవన్ రామ్ జయంతిని పట్టణంలో వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐశ్వర్య సాయి మందిరా సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్పూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవిందర్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు మాదిగ, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ పూజర్ల శంభయ్య , టిపిసిసి మెనీఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటిపాక కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎండి.జహంగీర్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకన్న, నాయకులు వంటపాక వెంకటేశ్వర్లు ఆకుల భాస్కర్ చాకుంట్ల నరసింహ ఆదిమల్ల సుధీర్ పాల్గొన్నారు. అదేవిధంగా డీటీఎఫ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.

హాలియా : పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యసమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని,సమతావాది, బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద శుక్రవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు పలువురు పూలమాలలు ఏసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ , నల్లగొండ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేదరి దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ఇరుమాది పాపిరెడ్డి, తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షులు మొక్క పరుశ్ రామ్ గౌడ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .



బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం
ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

నార్కట్‌పల్లి : బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆద్యంతం స్ఫూర్తిదాయకం అని ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన బాపూజీ జగ్జీవన్ రామ్ జయంతికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిన్న వయసులోనే చట్టసభల్లో ప్రవేశించి విశేషమైన పరిపాలన రాజకీయ అనుభవంతో దేశానికి ఎనలేని సేవలు చేసిన బాబూజీ జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. విద్యార్థులు జాతీయ నాయకుల జీవితాలను అధ్యయనం చేసి స్ఫూర్తిని నింపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా ప్రేమ్ సాగర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సుధాకర్ వీరస్వామి, శ్రీనివాస్ డా. వగ్గు సైదులు, హరి, తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో.. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎంపీడీవో ఉమేష్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

అమ్మనబోలు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంపెల్లి సైదులు మాజీ సర్పంచ్ బద్దం వరమరాంరెడ్డి , మాజీ వార్డ్ సభ్యులు దళిత సంఘాలు పాల్గొన్నారు.

గుడిపల్లి : దేశంలో కులరహిత సమాజం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహా నేత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని,ఆయన ఆశయాల సాధన కోసం యువత కృషి చేయాలని బీఆర్ అంబేద్కర్ యువజన నాయకుడు యర్ర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాబూ జగ్జీవన్ రామ్ 117 జయంతిని పురస్కరించుకొని అయన చిత్రపటానికి పలువురు పూలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు యర్ర యాదగిరి,బోడ ఇద్దయ్య,వట్టేపు యాదగిరి,యర్ర అరుణ్‌కుమార్,బోడ నాగరాజు,కత్తుల రమేశ్ పాల్గొన్నారు.



చింతపల్లి : మండలకేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సందేశ్, రాష్ట్ర నాయకులు ఎర్రజగన్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కురుమేటి వెంకటరమణ, బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య, నల్ల శ్రీకాంత్, వింజమూరు నరసింహ, బాండ్లపల్లి చెన్నయ్య, వింజమూరి రవి పాల్గొన్నారు. అదేవిధంగా మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌కుమార్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, జములానాయక్, ప్రశాంత్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : బాబుజగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ హిల్ కాలనీ బస్టాండ్‌లో నందికొండ మున్సిపాలిటీ మాదిగ సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందికొండ వైస్‌చైర్మెన్ ఆదాసు నాగరాణివిక్రమ్, కౌన్సిలర్లు తిరుమలకొండ మోహన్‌రావు,ఈర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

నల్లగొండటౌన్ : ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్ అధ్వర్యంలో ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ రమేశ్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, డీఎస్ఆర్బీ సీఐ సైదులు,ఆర్ఐ సురప్పనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.